


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 10 మే 2025

పేజీలు 8


నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈమేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25పై సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

## మత్తు పదార్థాల నియంత్రణకు

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- నషాముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యచరణ ప్రణాళిక 2024-2025 సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

# చర్యలు చేపట్టండి



కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

## జవాన్ చిత్రపటానికి నివాళులర్పించిన

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



జవాన్ చిత్రపటానికి సిఎం చంద్రబాబు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ : పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్ చిత్రపటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఓర్వకల్లు విమానాశ్రయంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శుక్రవారం అనంతపురం పర్యటన సందర్భంగా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడుకు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, ఎంపి నాగరాజు, డిఐజి కోయ ప్రవీణ్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కెఈ ప్రభాకర్, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# నలుగురు బైకు దొంగలు అరెస్టు

- 15 బైకులు స్వాధీనం
- హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుళ్ళను అభినందించిన డిఎస్పీ బాబు ప్రసాద్

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు బైక్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 15ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మూడవ

మిగతా 2లో



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాబు ప్రసాద్

# రహదారి విస్తరణకు సహకరించండి

- 340సి రహదారి కోసం విస్తరణ
- మే 16 లోపల డాక్యూమెంట్లు ఇవ్వండి
- జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ బి.నవ్య

కర్నూలు , మేజర్ న్యూస్ ప్రతినిధి : కర్నూలు నగరం మీదుగా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రహదారి విస్తరణ కోసం భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డులోని శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశంలో అందరి కోరిక మేరకు 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగులకు కుదించడానికి ప్రభుత్వాన్ని ఒప్పించామని, భవన, స్థల యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్ణయించినవిలువ)ప్రకారంఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు వాటి ప్లింత్ ఏరియాను బట్టి ఆర్ అండ్ బి విభాగం నిర్ణయించే విలువ ఆధారంగా నగదు చెల్లిస్తామని జాయింట్ కలెక్టర్ భూయజమానులకు

మిగతా 2లో

# ల్యాబ్ టెస్టింగ్ రిపోర్టులో నాణ్యత తెలుస్తుంది

- ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీరు హరేరామ నాయక్



కూలిపోయిన ట్యాంకును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ : నాబార్డు నిధులు రూ.25లక్షల ఖర్చుతో నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు నాణ్యత లోపమే కూలిపోవడానికి కారణాలని వస్తున్న ఆరోపణలు ల్యాబ్ టెస్టింగ్ రిపోర్టు తరువాతే తెలుస్తుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఛీఫ్ ఇంజనీర్‌హరేరామనాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును క్వాలిటీ కంట్రోల్ బోర్డు డిఈ సత్య నారాయణతో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని సూగూరు గ్రామ సమీపంలో 2017లో నాబార్డు ద్వారా మంజూరైన రూ.9 కోట్ల నిధులతో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుతో మరో మూడుఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం

మిగతా 2లో

# రహదారి విస్తరణకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటీనీ చేసి అప్రూవల్ చేస్తామని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మాణం చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించామని, వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి అప్పగించి సహకరించాలని కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,



ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ఇస్తే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.

# నలుగురు బైకుదొంగలు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి చెందిన డి రమేష్ బాబు గత నెల అతని బంధువులకు బాగోలేక కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో బైక్ పెట్టి లోపలికి వెళ్లి రోగిని చూసుకుని వచ్చే సరికి బయట పెట్టిన ఏపి 21ఎజడ్ 9275 మోటర్ సైకిల్‌ను దొంగలు ఎత్తుకుని వెళ్లగా ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని 3వ పట్టణ సిఐ శేషయ్య పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారన్నారు. అందులో భాగంగా నంద్యాల చెక్‌పోస్టు దగ్గరలో ఉన్న అరుంధతి నగర్‌కు వెళ్లే దారిలో టివి టవర్ వెనుక వాహన తనిఖీలు చేస్తుండగా ముద్దాయిలు కర్నూలు టెలికాం నగర్‌కు చెందిన తెలుగు కళ్యాణ్, గణేష్ నగర్‌కు చెందిన పిక్కిలి పెద్దరాజు, గణేష్ నగర్-2కు చెందిన షేక్ ఖాజా మోహిద్దీన్, నిడ్జూరుకు చెందిన మరో యువకుడుని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి ఏపి, తెలంగాణకు చెందిన మూడు రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్లు, 8 బజాజ్ పల్సర్ మోటర్ సైకిళ్లు, 2 హీరో స్ప్లెండర్ ప్లస్ ప్రో మోటర్ సైకిళ్లు, ఒక హోండా షైన్, ఒక హోండీ ఎస్‌పి మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దొంగలను పట్టుకు నేందుకు చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుళ్లు చెంచన్న, సుంకన్న, రంగారావు, కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు, నాగరాజు, తిరుమలేష్, చంద్రబాబు నాయుడు, రాంప్రసాద్, ముజఫర్ రహిమాన్‌లను డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆశాలత, ఎస్ఎస్ రహిమాన్, చంద్రమోహన్, క్రైం పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# టెక్స్ టైల్స్ పార్క్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు..!

**ఎమ్మెల్యే బీవీ సారథంలోనే పార్క్ ప్రారంమవుతుంది**
**గత వైసిపి ప్రభుత్వం ఈ పార్కును నాశనం చేసింది**
**ఈ పార్క్ ద్వారా వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు**
**చేనేత టీడీపీ నాయకులు**



మాట్లాడుతున్న టీడీపీ చేనేత నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బీవీ మోహన్ రెడ్డి కుటుంబం ఎంతో కష్టపడి ప్రతి చేనేత కళాకారులు వ్యాపారవేత్తగా ఎదగాలని లక్ష్యంతో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి బనవాసి వద్ద 77 ఎకరాలలో టెక్స్ టైల్ పార్క్‌ను మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, దాన్ని గురించి మాట్లాడా అర్హత వైసిపి పార్టీ నాయకులకు లేదని టీడీపీ చేనేత నాయకులు బుగిడె నాగరాజు, మాచాని శివశంకర్, దామా నరసింహులు, మాచాని మహేష్, బండ నరసప్ప, స్వాతిలు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బీవీ ఆదేశాల మేరకు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ చేనేత కళాకారులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేయడంలో, నిల్వ చేయడం, మార్కెట్‌కు చేరవేయడంలో ఈ టెక్స్ టైల్ పార్క్ఎంతో ఉపయోగపడతాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గిరాకీ పెరగడానికి మెగా టెక్స్ టైల్ పార్క్ ఒక వేదిక అవుతుందన్నారు. ఈ పార్క్‌లో ట్రైనింగ్ సెంటర్లు ఉండడం వలన చేనేత కార్మికులు నూతన యంత్రాలపై శిక్షణ, ఉత్పత్తి నాణ్యత పెంచుకోవచ్చున్నారు. కొన్ని వేలమందికి ఈపార్కులో ఉద్యోగ అవకాశాలతో పాటు కళాకారులకు చేతినిండా పని లభిస్తుందన్నారు. ఇలాంటి బహుతరమైన టెక్స్ టైల్ పార్కును ఎంతో కష్టపడి మా ఎమ్మెల్యే బీవీ తీసుకొస్తే దానిపై వైసీపీ నాయకులు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఇదే టెక్స్ టైల్ పార్క్ మాజీ మంత్రి బీబీ మోహన్ రెడ్డి తీసుకొస్తే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కడపకు తరలించారని, మళ్ళి బీవీ తనయుడు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి 2014 -19లో ఈ పార్కును ఏర్పాటుకు డిపిఆర్ చేస్తే 2019లో వైసీపీ ప్రభుత్వం బీసీలను పట్టించుకోకుండా ఈ పార్కును నాశనం చేసింది ఎవరు అని ప్రశ్నించారు. బీసీలపై వైసిపి ఎంత ప్రేమ ఉందో అందరికీ తెలిసిపోయిందన్నారు. వైసీపీ నాయకులు అభివృద్ధిలు పోటీ పడాలే తప్ప అనవసరమైన విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చేనేత నాయకులు మాచాని రాజు, కామర్తి మహేష్, మిన్నప్ప, దేవేంద్ర పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యపై సీపీఎం పార్టీ పాదయాత్రలను జయప్రదం చేయండి

**ఆదోని, మేజర్ న్యూస్ :**

ప్రజలకు తాగునీరు అందించాల్సిన అధికారులు మాటతో మాయ చేస్తున్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న విమర్శించారు. శుక్రవారం సీపీఎం పార్టీ కార్యాలయలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు వీరారెడ్డి, రామాంజనేయులుతో కలిసి మాట్లాడుతూ, ఆదోని మండలంలోని గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించుకున్నా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈనెల 11,12,13వ తేదిల్లో పాదయాత్ర నిర్వహించి మే 14న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

# మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్‌రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరింటెండెంట్ హుశేన్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈమేరకు మాదవద్రవ్యాల నివారణకు సంబంధింత అధికారుల నుంచి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు విద్యాసంస్థల్లో మాద కద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలను నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై ప్రభావం పడేందుకు అవకాశం ఉందని అవగాహన కల్పించాలన్నారు.

# ల్యాబ్ టెస్టింగ్ రిపోర్టులో నాణ్యత తెలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)



కూలీపోయిన ట్యాంకును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

హైద్రాబాదుకు చెందిన జిపిఆర్ కన్స్‌ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో చేపట్టినట్లు చెప్పారు. జల జీవన్ మిషన్ ద్వారా నీటిని సరఫరాకు టెస్టింగ్ చేస్తుండగా, ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసిందన్నారు. ఆయనవెంట ఇఇ పద్మజ నాటి డిఈ సాంబయ్య ప్రస్తుత డిఈ మొహినుద్దీన్, నాటి ఎఈ నాగమల్లయ్య, ప్రస్తుత ఎఈ వెంకట్రాముడు జలజీవన్ మిషన్ కాంట్రాక్టర్ రమణారెడ్డి క్వాలిటీ కంట్రోల్ బోర్డు డిఈ కుషయ్ కుమార్‌తోపాటు ఇతర సిబ్బంది గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఇంచార్జీ కార్యదర్శి ఇస్రత్ బాష, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శివప్రసాద్, కవిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**నేడు చెన్నకేశవ స్వామి కళ్యాణం**



**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మిడుతూరులో ప్రసిద్ధి చెందిన అతి పురాతన ఆలయం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు అధికారులు పాలకమండలి చైర్మన్ భూమా కృష్ణమోహన్ శెట్టి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయం అర్జునుడు ముని మనవడు జనమేయజేయుడు క్రీస్తు శకం 15వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయానికి ఒకప్రత్యేకత ఉన్నది. ఈ ఆలయం బ్రహ్మోత్సవాలు వైశాఖ శుద్ధ ద్వాదశి నాడు బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. ఉత్సావాలలోభాగంగాశనివారం ఉదయం10.5.25 శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతాయి.

**బ్రహ్మోత్సవాల ముఖ్య ఘట్టాల తేదీలు :** మే 9-న రాత్రి 9 గంటలకు మహా గణపతి పూజ శ్రీ చక్ర రాజపూజ నవగ్రహ పూజ,10 న- ఉదయం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం11న ఆదివారం ఉదయం 8 గంటలకు సింహ వాహనము 730 నిమిషాలకు గరుడోత్సవము , పల్లకీ సేవ 12 న సోమవారం వైశాఖ శుద్ధ పూర్ణిమ రతంగ హెూమము, సాయంత్రం రథోత్సవ కార్యక్రమం 13వ తేదీ మంగళవారం ఉదయం తీర్థావళి పూర్ణాహుతి సాయంత్రం 5.30గంటల పారువేట కార్యక్రమం నిర్వహించబడనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

**చెన్నకేశవ స్వామి తిరుణాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం : ఆలయ ఈవో ఏడి వెంకటరమణ :** శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా ఆలయానికి ఇతర గ్రామాల తరలి వస్తారని తిరుణాల పూర్తయ్యే వరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా తగిన ఏర్పాటు చేశామని ఆలయంలో తగిన సిబ్బందిని నియమించామని పండుగ ముగిసే వరకు గ్రామ నాయకులు,పోలీస్‌వారి సహకారంతోప్రత్యేకబందోబస్తుఏర్పాటుచేశామని తిరుణాలకువచ్చే భక్తుల అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామనిఆలయ ఈవో ఏడి వెంకటరమణతెలిపారు.



# బిసిల హక్కులు, అభ్యున్నతి ప్రధానితో సాధ్యం



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** బిసిల హక్కులు, అభ్యున్నతి ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమవుతుందని బిజెపి అధికార ప్రతినిధి సాయి ప్రదీప్, నాయకులు శ్రీరాములు యాదవ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక నంద్యాల చెక్‌పోస్ట్‌లో బిజెపి, బిసి సంఘం ఆద్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి సంఘాలు ఎంతో కాలంగా కులగణన కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ కులగణన చేపట్టాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలోని అన్ని కులాల వారికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయపరమైన, రాజ్యాంగ బద్ధమైన హక్కులను పొందడానికి ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుందని కుల గణన సర్వే యొక్క మూలాలను వాటి ఔనత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుర్ని వెంకటేష్ నాయకులు నాగరాజు, డాక్టర్ నాగేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్, బిజెపి రెండవ మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, రమణ యాదవ్, వర్మ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించడమే ప్రజావేదిక – టీడీపీ ఇంఛార్జ్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా వేదిక లక్ష్యమని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గం మాధవరం గ్రామం టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి ప్రజలు ఆధార్ భూ సమస్యలు గృహ సమస్యలు అనారోగ్య సమస్యలు వంటి వాటిపై వినతులు సమర్పించారు. ముస్లీం మైనార్టీలు విద్యార్థుల కోసం మంత్రాలయం నియోజకవర్గంలో ఉర్దూ హైస్కూలులో ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యలన్ని అధికారులకు తెలియజేయడం జరిగిందని, సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు.


టీడీపీ ఇంచార్జీకి వినతిపత్రం సమర్పిస్తున్న ముస్లీం మైనార్టీ నాయకులు

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వద్దుడు యేసయ్యని బైక్ ఢీకొనడంతో గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల వైపు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు రోడ్డు దాటుతున్న యేసయ్య(60) అనే వ్యక్తిని ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి, వృద్ధుడికి ఇద్దరికీ గాయాలయ్యాయని చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మూలమఠంలో వెలసిన భీమేశ్వరస్వామి దేవాలయం, అయ్యలూరు గ్రామంలోని శ్రీ నీలకంటేశ్వర కోదండ రామస్వామి దేవస్థానంలకు నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కొరకు విజయవాడ దేవాదాయ కమీషనర్ రామచంద్రమోహన్ ఈనెల 6న నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయా దేవస్థానంల కార్యనిర్వహణ అధికారి వేణునాథ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆయా దేవాలయాలకు 9 మంది సభ్యులు మించకుండా పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రైతునగరంలోని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

## పాక్ పాలకుల కుటీలత్వాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాలి


మాట్లాడుతున్న ధరూర్ జేమ్స్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** భారత దాడిలో చనిపోయిన ఉగ్రవాదుల అంత్యక్రియలను పాకిస్తాన్ పాలకులు అధికారిక లాంచనాలతో జరిపించిన పాకిస్తాన్ పాలకుల కుటీలత్వాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాలని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ధరూర్ జేమ్స్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారతదేశం ఏనాడు యుద్ధం కోరుకోదని శాంతిని కోరుకుంటుందని కానీ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు, పాక్ సైనికులు భారత దేశానికి ఇష్టం లేని యుద్ధాన్ని బలవంతంగా మన దేశంపై రుద్దుతున్నారన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో 28మంది అమాయకులను హత్య చేసిన ఉగ్రవాద శిబిరాలపై భారతదేశం దాడి చేసి ఉగ్రవాదులను అంతం చేస్తే నేడు అందుకు ప్రతిగా దేశంలోని నివాస ప్రాంతాలపైన దాడి చేసి అమాయకులైన సామాన్య ప్రజలను పాకిస్తాన్ హతమార్చడం ఎంతవరకు సమంజసమన్నారు. నేటి యుద్ధం వలన నష్టపోయేది పాకిస్తాన్ ప్రజలేనని ఈ విషయాన్ని పాక్ గ్రహించాలన్నారు. ఇప్పటికైనా పాక్ భారతదేశంతో శత్రుధోరణిని మానుకుని సఖ్యతగా ఉంటూ అక్కడి ప్రజలకు మంచి చేయాలని అన్నారు.

## పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం

**– 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ తాటికొండ బుగ్గ రాముడు**


మాట్లాడుతున్న తాటికొండ బుగ్గ రాముడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్నదని నంద్యాల టౌన్ 38వవ వార్డు వైఎస్ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారత సైన్యానికి మరింత శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని, సైన్యం పోరాటపటిమల్ని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాక్ దేశంపై ప్రతీకారం తీర్చుకుందని అన్నారు. 9 ఉగ్రవాద సంస్థలపై సైన్యం చేసిన దాడి దేశం గర్వపడేలా చేసిందని కొనియాడారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేంత వరకు విశ్రమించొద్దని ఆయన కోరారు. భారత సైన్యానికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే పాక్ దేశ ఉగ్రవాదులకు ఇదే తగిన గుణపాఠమని ఆయన అన్నారు.

## దేవాలయాల ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్


మాట్లాడుతున్న ఈఓ నాగప్రసాద్

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని దేవాలయాలకు సంబంధించి నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామ కానికి దేవదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఈవో నాగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ లో భాగంగా మండలంలోని ఈర్నపాడు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ, ఈశ్వర, కోదండరామస్వామి, దేవస్థానములకు, బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన, ఆంజనేయ స్వామి దేవస్థానంల కు శింగవరంలోని శ్రీ వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి దేవాలయాలకు సంతజుటూరు లోని శ్రీ చెన్నకేశవ, ఆంజనేయ స్వామి దేవాలయాలకు పెద్దదేవలాపురం గ్రామంలోని శ్రీ వరదరాజ, ఆంజనేయ,లింగమయ్య, దేవస్థానములకు కడమలకాల్వ గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవస్థానానికి భోజనం గ్రామంలోని ముక్తేశ్వర స్వామి దేవస్థానము లకు సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరుగుతుందని అన్నారు. ఒక్కొక్క దేవస్థానమునకు సంబంధించి తొమ్మిది మంది సభ్యులకు మించకుండా ధర్మక ర్తల మండలి ఏర్పాటు అవుతుందని ఆసక్తి గల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని అన్నా రు. దరఖాస్తులు ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా దేవాదా య శాఖ అధికారి, దేవాదాయ శాఖ,రైతు నగరం నంద్యాల శాఖ వారికి అందజేయాలని దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి నాగ ప్రసాద్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



**గడివేముల మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని కే బొల్లవరం గ్రామానికి చెం దిన గువ్వల రాజు 38 సంవత్సరాలు గత 14రోజుల నుండి కనబడటం లేదని రాజు అన్న గువ్వల జనార్ధన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుడు గువ్వల జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గువ్వల రాజుకు 20 సంవత్సరాల క్రితం వివాహం అయినదని, ఒక కుమారుడు సంతానం, ప్రస్తుతం భార్యా,భర్తలు సంసార విషయంలో మనస్పర్ధలు వచ్చి ప్రస్తుతం విడివిడిగా ఉంటున్నారని గువ్వల రాజు భార్య తన కొడుకుతో బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట గ్రామంలో నివాసం ఉంటున్నారని తెలిపారు. గువ్వల రాజు గడివేముల చెందిన కొందరి జీవాలను మేపుటకు కూలికి వెళ్లేవాడని, రాజు కనబడకపోయేసరికి రాజు అన్న జనార్ధన్ సదరు జీవాలు ఉన్నవారికి అడగక వారు జీవాలు వేపుటకు కూలీలకు రావడంలేదని రాజు గడివేముల వైన్ షాప్ సమీపాన సెల్ షాప్ నందు సెల్ఫోన్ ఛార్జింగ్ పెట్టి రిపేరు చేయించుకునే వాడని చెప్పడంతో ఈ విషయాన్ని సెల్ షాప్ ఓనర్ ఇంతియాజ్ను గువ్వల రాజు అన్న జనార్ధన్ అడగగా సెల్ షాప్ ఓనర్ ఇంతియాజ్ మాట్లాడుతూ సుమారు 14 రోజుల క్రితం సెల్ షాప్ లో ఫోన్ పెట్టి రాలేదని గువ్వల రాజు అన్న జనార్ధన్ కు సెల్ షాప్ యజమాని తెలిపారు. గువ్వల రాజు కొడుకుకు గువ్వల వెంకటేష్ కు తన తండ్రి కనబడడం లేదని తెలిపిన వారు స్పందించకపోవడంతో గువ్వల జనార్ధన్ తన బంధువుల వద్ద ఇండ్ల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో గువ్వల జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు.

## గుట్టుగా .. కాల్చివేశారు

**గడివేముల మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని బిలకల గూడూరు వెళ్లే రహదారి నందు గడివేముల చెందిన సత్తార్ పొలంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. పంట కోసే సమయంలో పొలం యాజమానికి గుర్తు తెలియని శవం అవయవాలు కనపడటంతో ఈ విషయాన్ని పొలం యాజమాని పోలీస్ దృష్టికి తీసుకెళ్లారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. అనంతరం శవాన్ని కాల్చినట్లు రైతులు చర్చించుకుంటున్నారు

## మిద్దె పై నుంచి పడిన వ్యక్తి కోలుకోలేక మృతి


మృతి చెందిన సర్వన్న

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో గత నెల 30వ తేదీన మిద్దెపై నుంచి జారి పడిన సర్వన్న (41) అనే వ్యక్తి మృతి చెందినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామానికి చెందిన సర్వన్న కుటుంబ సభ్యులతో కలిసి అత్తగారిళ్లైన గోపవరం గ్రామానికి గత నెల 29వ తేదీన వచ్చారని అన్నారు. 30వ తేది సాయంకాలం వీచిన ఈదురు గాలులకు, వర్షానికి ఇంటిపైన ఉన్న గడ్డిగట్టలు తడిసి పోతాయని ప్లాస్టిక్ కవర్ కప్పేందుకు మిద్దెపైకి వెళ్ళారని అన్నారు. అదే సమయంలో వీచిన ఈదురు గాలులకు ఆ ప్లాస్టిక్ కవర్ చుట్టుకోవడంతో ప్రమాదవ శాత్తు మిద్దెపై నుంచి కిందపడిపోయారని అన్నారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారని అన్నారు. అక్కడ కోలుకోలేక గురువారం సాయంత్రం మృతి చెందారని అన్నారు. శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

సూర్య



## జవాన్ వీరమరణం పొందడం బాధాకరం



మాట్లాడుతున్న రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జవాన్ వీరమరణం పొందడం బాధాకరం, మురళి నాయక్ కుటుంబానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అండగా ఉంటుంది ఆల్ ఇండియా బంజారా సేవా సంగం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె బాలనాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్‌లో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని అన్నారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండపల్లి తండాకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీర మరణం పొందడం మనసుకు బాదేసిందని అన్నారు. పాకిస్తాన్- భారత్ మధ్య జరిగిన యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు యావత్ భారతదేశం తనకు సెల్యూట్ చేస్తుందని అన్నారు. మురళినాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐఓ గురువయ్య శెట్టి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్ఐఓ గురువయ్య శెట్టి సూచించారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీ నుంచి కర్నూలు జిల్లాలోని 52సెంటర్లలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లీమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌తో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎగ్జామినేషన్ సెంటర్‌లో కాపింగ్‌కు పాల్పడకుండ మరియు విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ టైం లోపల ప్రశ్నా పత్రాలు అందచేయాలని తెలిపారు. సమావేశంలో డివి ఈఓ డాక్టర్ సి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు, రైస్ మిల్లర్లు లైసెన్లు తీసుకోవాలి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం పంట ఉత్పత్తుల క్రయ, విక్రయాలు చేయడానికి వ్యాపారులు, రైస్ మిల్లర్లు లైసెన్లు తీసుకోవాలని యార్డు కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. వరి ధాన్యం పంట ఉత్పత్తులను కొనడానికి వ్యవసాయ మార్కెట్‌లో లైసెన్లు తీసుకొని వ్యాపారం చేయాలని వ్యాపారులు, రైస్ మిల్లర్లకు కార్యదర్శి సూచించారు. మార్కెట్ అభివృద్ధి కోసం సహకరించాలని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐరా లక్ష్యం

**- రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) లక్ష్యమని సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్‌నారాయణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రతినిధులు జయప్రకాష్, శరత్ బాబు, విజయ్ బాబులతో సమావేశమై కార్యాచరణ రూపొందించారు. జిల్లా అధ్యక్షులుగా ఎం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా పీవీ రంగారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జహింగిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి జాషువా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిష్పక్షపాతంగా కృషి చేస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సొంతింటి కళ నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రమాద భీమా, అక్రిడేషన్ సౌకర్యానికి కృషి చేస్తామని అన్నారు. పాత్రికేయుల పెన్షన్ సౌకర్యం కొసం రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడతామని అన్నారు. ప్రతి జిల్లా, మండలాల్లో ప్రెస్ క్లబ్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# పేరుకే ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

- **అధికారులు పట్టించుకోవడం లేదు..**
**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**
- **సమయపాలన పాటించండి..**
**అధికారులకు సూచన**




ఫోటో రైట్ అప్. మాట్లాడుతున్న ఎమ్మెల్యేగిత్త

**మిడుతూరు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రజా సమస్యలు తీర్చేందకే మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్సడే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేరు కే ప్రజా సమస్యల పరిష్కారం ఏ సమస్యలు పరిష్కారం కావడం లేదని గతంలో ఇచ్చిన అర్జీలను కూడా ఇంతవరకు పరిష్కరించలేదని ఎమ్మెల్యే ముందు రమేశ్ రెడ్డి వాపోయారు దీనిపై ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా రైతులు తమ పంట పొలాలకు రస్తాలు లేవని, ఆన్ లైనలో ఎక్కించడం లేదని , భూసమస్య లకు సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమావేసానికి కొందరు అధికారులు గైహాజరు కావడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశాడు ఆ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేయమని ఎంపిడివో కు ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కాకుండానే పరిష్కరించినట్లు అర్జీదారుల దగ్గర ఫోటోలు దిగి సమస్య పరిష్కరించినట్లు అప్లోడ్ చేస్తున్నారని అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హెచ్చరించారు కొన్ని సమస్యలు గతంలో ఇచ్చిన అర్జీలను కూడా ఇంతవరకు పరిష్కరించడం లేదని ఇటువంటివి రిపీట్ కాకూడదని అధికారులను ఆదేశించాడు ఇలా జరిగినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకోమని ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. మద్దిగుండం ఇరు గ్రామాలరైతుసమస్యలపై మైనర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కి ఎమ్మార్వో కు మైనర్ ఇరిగేషన్ అధికారులకు నాకు తెలియకుండా సుంకేసుల జలకనూరు గ్రామాల రైతులకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తానని రైతులకు ఎమ్మెల్యే తెలిపారు అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏవో పిరు నాయక్ రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య ఎంఆర్ఓ శ్రీనివాసులు,మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, చింతలపల్లి వెంకటేశ్వర రెడ్డి కడుమూరు సుధాకర్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి , దే రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,సేబ్ భాష, నరసింహ గౌడ్, తదితర నాయకులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు , అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రతిష్ఠా వేడుకలు



ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్తున్న గ్రామస్థులు



ధ్వజ స్థంబాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సింగరాజుపల్లె గ్రామంలో సీతారామచంద్ర మూర్తి, కాశీ విశ్వనాథ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగాయి. వేదమంత్రోచ్చరణల మధ్య భక్తుల సమక్షంలో ప్రతిష్టా వేడుకలను నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు గణపతి పూజ, నూతన విగ్రహాలకు, యంత్రాలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన విగ్రహాలను గర్భగుడిలో ప్రతిష్టించి ప్రాణప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పక్షాజ్వాల, కూష్మాండ బలిదానములు, ప్రధాన దేవతా హోమం, పూర్ణాహుతి, శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ధ్వజ స్థంబాలను ప్రతిష్టించారు. నాబిశీల, పరిహార దేవతల విగ్రహాలను ప్రతిష్టించి ప్రాణ ప్రతిష్ట పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. సాయంకాలం వేళ సీతారామచంద్రస్వామి, కామాక్షి సమేత కాశీ విశ్వనాథ స్వామివార్ల కళ్యాణంను నిర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శాంతి పూజ, వేద ఆశీర్వచనములు చేశారు. భక్తులకు ఉచిత అన్నదానంను ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతిష్ట సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు ఈ వేడుకలను తిలకించేందుకు తరలి వచ్చారు. ప్రతిష్ట వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్ధి వెంకటస్వామిలు వేర్వేరుగా వచ్చి ఆలయంలో ఉన్న స్వామివార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో గ్రామం కిక్కిర్సిపోయింది. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



ప్రతిష్టించిన సీతారాముల విగ్రహాలు

## వీర జవాన్‌కు అశ్రు నివాళి



**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్ర పోరులో అనంతపురం గిరిజన బిడ్డ మురళి నాయక్ వీర మరణం పొందాడు. ఈ సంద ర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షుడు బెనర్జి, బీఎంఎస్ రాజుల ఆధ్వర్యంలో మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం విపత్కరణ పరిస్థితుల్లో మన జవానులు ప్రాణాలు కోల్పోతున్నా శత్రు సైన్యానికి వెన్ను చూపకుండా పాకిస్తాన్ దాడులను తిప్పికొడుతున్న సైన్యానికి దేశ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని అన్నారు. అనంతరం సాయిబాబానగర్ క్రిస్టియన్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం రాజుల ఆధ్వర్యంలో వీర జవాన్‌కు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు చంటి, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లారెడ్డి కాలేజీ విద్యార్థులకు సహకారం అందిస్తా

– ఎన్‌టిఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ చంద్రశేఖర్




మాట్లాడుతున్న వైస్ చాన్సెలర్ డా.పి. చంద్రశేఖర్‌రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పుల్లారెడ్డి కాలేజీ విద్యార్థులకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఎన్‌టిఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ పి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కర్నూలు పర్యటనలో భాగంగా నగరంలోని ప్రముఖ జి పుల్లారెడ్డి దంత వైద్య కళాశాలను సందర్శించారు. అనంతరం జి పుల్లారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి నారాయణమ్మ పుల్లారెడ్డి ఆడిటోరియం నందు ఉపాధ్యాయ మరియు విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాలేజీ నందు దంత వైద్య పరికరాలు మరియు మౌలిక సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది ఉండటం చాలా సంతోషకరమని అన్నారు. రీసెర్చ్ చేసే యుజి, పిజి విద్యార్థులకు అమరావతిలో కొత్తగా ఏర్పాటు చేసిన రీసెర్చ్ యూనిట్ నందు అవకాశం కల్పిస్తూ తగు ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఏడాది ప్రతిభ కనబరిచిన కాలేజీకి బెస్ట్ కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీ అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రైనింగ్ మీద ఆసక్తి ఉన్న సీనియర్ రిటైర్డ్ ప్రొఫెసర్‌ని ప్రోత్సహిస్తూ వారి సేవలను ఉపయోగించుకోవడానికి ప్రొఫెసర్ అమెనిటీస్ అనే సౌకర్యం తీసుకొచ్చామన్నారు. తదనంతరం వైస్ చాన్సెలర్ డాక్టర్ పి చంద్రశేఖర్‌ని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ వై మురళీధర్ రెడ్డి, డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఎస్. నాగలక్ష్మిరెడ్డి, ప్రొఫశ్రీసర్ అండ్ హెచ్‌ఓడిఆర్థో డాంటిక్స్ డా.ఎం. భారతి, ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డా. దుగ్గినేని శ్రీనివాసులు, ప్రొఫెసర్ డా.వి సాయిరాం, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



పుల్లారెడ్డి కాలేజ్ బోధన సిబ్బంద, విద్యార్థులతో డాక్టర్ చంద్రశేఖర్

## శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో
## ఉచిత గ్రూప్ 1,2 కోచింగ్ ప్రారంభం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర రామకృష్ణారెడ్డి కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సమ్మర్ కోచింగ్‌ను నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఈ ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యంతో మౌళికంగా పుస్తకాలు చదవాలన్నారు. గడిచిన ప్రశ్నాపత్రాలను బాగా పరిశీలించాలని తెలిపారు. ఎక్కువగా శ్రమించాలని అనేక పర్యాయాలు చదవడం వల్ల మంచి జ్ఞాపకశక్తి పెరిగి విజయాన్ని సాధిస్తారన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి కాలంలోనే పోటీ పరీక్షలకు అనువైన జ్ఞానాన్ని అందించాలని అందుకు మంచి సబ్జెక్టుకు సంబంధించిన అధ్యాపకులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు తానే స్వయంగా యుపిఎస్సీ కోచింగ్‌కు పంపిస్తానని కూడా తెలిపారు. గతంలో కూడా చాలా మంది విద్యార్థులకు చేయూతనిచ్చారని అందులో చాలా మంది మంచి ఉన్నత పదవుల్లో ఉన్నారని ఆయన ఎంతో సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. సమావేశానికి ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కోచింగ్ ఇన్‌చార్జి రమేష్, అధ్యాపకులు కుమార్, బాలసుబ్రమణ్యం, సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## వేసవి తైక్వాండో, సెపక్‌తక్రా
## శిక్షణ శిబిరం ప్రారంభం



విద్యార్థులతో శ్రీనివాసరావు, భూపతిరావులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో నగరంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జరుగుతున్న తైక్వాండో మరియు సెపక్‌తక్రా శిక్షణ శిబిరాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, డిఎస్‌డిఓ భూపతిరావులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో తైక్వాండో లాంటి మార్సల్ ఆర్ట్ శిక్షణలో శిక్షణ పొందాలన్నారు. ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉంటారని తెలియజేశారు. అలాగే నేటి కాలం పిల్లలు ఫోన్‌కి ఎక్కువగా బానిసలవుతున్నారని వాటికి దూరంగా ఉంచి వారు ప్రతినిత్యం ఏదో ఒక రకమైన క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు శ్రద్ద తీసుకోవాలని తెలియజేశారు. డిఎస్‌డిఓ భూపతిరావు మాట్లాడుతూ నగరంలో ఈ ప్రాంతంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించడం ద్వారా చుట్టుపక్కల ఉండే పిల్లలకి వారు నిరంతరం వచ్చి సాధన చేయుటకు మంచి అవకాశం లభించిందన్నారు. ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన వీరేష్‌కి మా సపోర్ట్ ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, నెహ్రూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, తైక్వాండో శిక్షణ శిబిరం నిర్వాహకుడు వీరేష్ బాబు, పెపక్‌తక్రా శిక్షకుడు నితిన్ కుమార్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను
## పకడ్బంధీగా నిర్వహించండి

- మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు
- 42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ
- జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌వో ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఆర్‌వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, ఒకేషనల్ 587 మొత్తం 10,779 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, ఒకేషనల్ 366 మంది మొత్తం 3325 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందని అన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 మంది పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల -19, ఏపీ మోడల్ స్కూల్స్ -2, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలు -19 నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలకు వైద్య సిబ్బందిని, విద్యుత్ సరఫరా ఉండే విధంగా సంబంధి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చూడాలని, పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సున్నిత, సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఐవో సునీత, డీఈసీ మెంబర్స్ రామన్, కృష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఏపి సీడ్స్ గోడౌన్ నందు జిపిఐ కంపెనీ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన సిరి పొగాకు కొనుగోలును వారంలో రెండురోజులు కొనుగోలు చేస్తుందని మిగతా రోజుల్లో బీడీ పొగాకు (రష్టిక) పొగాకును కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతు సోదరులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## పూడికతీత పనులు పకడ్బంధీగా చేపట్టాలి

– కమీషనర్ రవీంద్రబాబు




**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 52వార్డుల్లో చేపట్టిన పూడికతీత పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పెద్దపడఖాన, దండెగేరి తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా రూ. 1.06కోట్లతో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి వార్డులో 15మందికిపైగా ప్రత్యేక సిబ్బందితో ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సుద్దవాగులో తొలి దశ పూడికతీత పనులు పూర్తయ్యాయని, కెసి కెనాల్‌లో సైతం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర ప్రజలు సహకరించి వ్యర్థాలను మురుగు కాలువల్లో, నదుల్లో వేయొద్దని వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మహేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు రెండవ శనివారం కావడంతో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పిడిసిఎల్ ఈఈ శేషాద్రినాయుడు, ఏడిఈ నాగప్రసాద్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## దరఖాస్తు గడువును పెంచాలి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఎస్‌సి కార్పొరేషన్ లోన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, నగర నాయకులు దావీదులు అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్, డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎస్‌సి కార్పొరేషన్ ఈఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి అభ్యర్థులకి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం బ్యాంకు లింక్ రుణాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అయితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 10న చివరితేదీ ఉండగా గత రెండ్రోజుల నుండి సర్వర్ పనిచేయకపోవడం నేడు చివరి తేదీ సెలవుదినం కావడంతో చాలా మంది అభ్యర్థులు నష్టపోతున్నారని కావున దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించాలని కోరారు. అలాగే లోన్ మంజూరు విషయంలో రాజకీయాలకు తావు లేకుండ నిజమైన అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# బాల్యవివాహాలతో జీవితాలు నాశనం..వెల్దుర్తి సిడిపిఓ లుక్



మహిళలకు, కిషోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ లుక్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** ఆడపిల్లలకు 18 సంవత్సరాల వయస్సు దాటిన తరువాతనే వివాహాలు చేయాలని, అలాకాదని 18 సంవత్సరాల వయస్సులోపు బాల్య వివాహాలు చేస్తే భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలు వచ్చి జీవితాలను నాశనం అవుతాయని వెల్దుర్తి సిడిపిఓ లుక్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి సచివాలయం-3 నందు 1, 8, 9, 12 అంగన్‌వాడి కేంద్రాలకు సంబందించి పునరుత్పత్తి ఆరోగ్యము, బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి వెల్దుర్తి సిడిపిఓ లుక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నుండి 18 సంవత్సరాల వయస్సులోపు జరిగే బాల్య వివాహాల వలన పునరుత్పత్తి అంటే మరో బిడ్డకు జన్మనివ్వడం, జన్మని ఇవ్వడమంటే ముందుగా తల్లికి 18 సంవత్సరాల తరువాతే వారికి అన్ని విధాల అవగాహన ఏర్పడుతుందన్నారు. కావున బాల్య వివాహాలను ఎవ్వరు అనుమతించకూడదని, మీ ప్రాంతాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిసిపిఓ పి.శారద, కోఆర్డినేటర్లు ఎం.దీప్తిరాణి, బీసి.సుజాత, హెల్త్ సూపర్‌వైజర్ అనమ్మ, మోహన్, ఏఎన్‌ఎం గోవిందమ్మ, రంగవల్లి, ఆశావర్కర్లు బుచ్చమ్మ, కుమారి, అనీత, లలిత, సులోచన, విజయకుమారి, అంగన్‌వాడి టీచర్లు హెప్సిబా, రేణుక, జ్యోతి, విజయకుమారి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# బాలికల కోసం కిషోరి వికాసం -సూపర్ వైజర్ ప్రభాకరమ్మా



సమావేశం లో మాట్లాడుతున్న ఎం ఎస్ కే రజిత, ప్రభాకరమ్మా

**దొర్నిపాడు ,మేజర్ న్యూస్ :** బాలికల కోసమే కిషోరి వికాసం కార్యక్రమంనిర్వహించడం జరుగుతుంది అని సూపర్ వైజర్ ప్రభాకరమ్మా అన్నారు మండలకేంద్రమైన దొర్నిపాడు అంగన్వాడీ సెంటర్ నందు బాలికలతో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై రోజు రోజుకు మోసాలు పెరిగి పోతున్నాయిముక్యంగా ప్రేమ పేరు తోమోసాలు చేస్తున్నారుగర్భవతులను చేసి పారిపోతున్నారు మరికొంతరాజి మంది బాల్యవివాహాలు చేసుకుంటున్నారుఇలాంటి సంఘటనలు అధికమాయ్యాయి . బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహనా కల్పించేందుకు ప్రభుత్వం 12అంశాల్లో బాలికలకు అవగహన కోసం ప్రభుత్వం మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లో కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందిఆమె అన్నారు అని కార్యక్రమం వివరాలు మే 2,వ తేదీన బాలికల సమిష్టి పరిచయం, 6వ తేదీన, రుతుక్రమ, పరిశుభ్రత నిర్వహణ, లైంగిక విద్య, 9వ తేదీన, బాల్యవివాహాలు, పునరుత్పత్తి ఆరోగ్యం 13వ తేదీన, బాలల హక్కులు, రక్షణ, ఫోక్సో చట్టం, 16వ తేదీన, కౌమరాధశలో ఇనుములోపం, రక్తహీనత, 20వ తేదీన, లింగ అసమానతలు, 23వ తేదీన, విద్య కెరిర్, మార్గదర్శకత్వం, నైపుణ్యం ప్రాముఖ్యత, 27వ తేదీన, సైబర్ మోసాలు, ఆన్లైన్ భద్రత సమస్యలు,, 30వ తేదీ, ఆర్థిక నిర్వహణ, జూన్ 3వ తేదీ, కౌమారా బాలికల నాయకత్వం, సాధికారత, జూన్ 6వ తేదీ, శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత, జూన్ 10వ తేదీ, బాల్యవివాహలపై కలిగే అనర్థాలపై అవగహన కార్యక్రమాలు మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వార్డు, గ్రామ సచివాలయంలో కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ప్రభాకరమ్మా, ఎం ఎస్ కే రజిత, అంగన్వాడీ టీచర్ వెంకట సుబ్బమ్మ బాలికలు పాల్గొన్నారు.

# కూటమి నాయకులను విమర్శించే అర్హత ఎమ్మెల్యే విరుపాక్షికి లేదు



మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విమర్శించే స్థాయి వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షిది కాదంటూ ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు.శుక్రవారం టీడీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరోపిస్తున్నట్లు డనాపురంనుండిహెలగుందకురోడ్డుటీడీపీ ప్రభుత్వంలో మంజూరు చేస్తే గత వైసీపీ ప్రభుత్వంలో టెండర్ రద్దు అయ్యిందన్నారు. మీ ప్రభుత్వంలో డోన్‌లో జరిగిన అభివృద్ధి ఆలూరులో ఎందుకు జరగలేదన్నారు.త్వరలో డనాపురం నుండి హెలగుందకు 14 కోట్లతో రోడ్డు నిర్మాణం చెవుడుతామన్నారు.నియోజవర్గంలో 9 నెలల కాలంలో 18 కోట్ల తో రోడ్లు వేశామని,రూ. 2కోట్ల 23 లక్షలు రోడ్లకు ప్యాచ్ వేశామన్నారు. రాష్ట్రంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే ఇంకా జడ్పీటిసి తరహాలోనే మాట్లాడుతున్నారని దైర్యం ఉంటే ప్రజా సమస్యలుపై అసెంబ్లీలో మాట్లాడాలన్నారు. ఇక నుంచి ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. సమావేశంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్లు రాంనాథ్ యాదవ్, నారాయణ,దేవేంద్రప్ప, తిమ్మయ్య, నరసప్ప,రామాంజి నేయులు,ఆలూరు బ్రాంచ్ కెనాల్ అధ్యక్షులు కిష్టప్ప,జలందర్ లు పాల్గొన్నారు.

# నమస్కారం..దాని విశిష్టత

-నమస్కాంలో సంస్కారంతోపాటు దాగిన శాస్త్రీయత



**కర్నూలు మేజరున్యూస్‌:** హిందూ సంస్కృతిలో నమస్కారం ఓ విశిష్ట ప్రక్రియ. ప్రతి హిందువుకు ఎవ్వరైనా ఎదురైతే రెండు చేతులు జోడించి హృదయ స్థానం ఉంచి నమస్కరం చేయడం అలవాటు. సాదారణంగా నమస్కారం చేయడమంటే ఎదుటి వ్యక్తికి గౌరవం ఇవ్వడమని తెలుసుకోవాలి. నమః అన్న సంస్క ృత పదం నుంచి వచ్చినదే నమస్కారం. మనుషులందరిలోనూ దైవత్వం ఉందని హిందువులు నమ్ముతారు. ఈ నమ్మకమే దైవత్వం. నమస్కారం అంటే ఒక వ్యక్తిలో ఉన్న ఆత్మ ఎదుటి వ్యక్తిలో ఉన్న ఆత్మను గుర్తించి విధేయత ప్రకటించడం అన్నది ఆధ్యాత్మిక పరమైన అంశం. ఇక శాస్త్రీయ పరంగా చూస్తే....నమస్కాం చేసేటపుడు రెండు చేతుల కొనలు ఒకదానితో మరొకటి తాకుతాయి. మన చేతుల వేళ్ళ కొనలకు కళ్ళు, చెవి, మెదడుతో సంబంధం ఉంటుందని వైద్యశాస్త్రం పేర్కొంటోంది. చేతివేళ్ళ కొనలు ఒకదానితో ఒకటి తాకడం వలన కలిగే ఒత్తిడి కారణంగా మన కళ్ళు, చెవులు, మెదడు కేంద్రాలు ఉత్తేజితమౌతాయని ఈ కారణంగా మన ముందున్న వ్యక్తిని మెదడు ఎక్కువ కాలం గుర్తుంచుకోవటం, వారి మాటలను గుర్తుంచుకుంటుంది. దీని భావం ఏమంటే మనం చేతులు జోడించి నమస్కారం పెడితే ఎదుటి వారికి ఎక్కువ కాలం గుర్తుండిపోతాం అని అర్థం. నమస్కారం పెట్టేటపుడు మనం ఎదుటి వారిని ముట్టుకోం. అందువల్ల వ్యాధులు ఒకరినుంచి మరొకరికి సంక్రమించే అవకాశాలు ఉండవు. ఇలా భౌతిక సంబంధం లేకపోయినా ఇద్దరి మధ్య సానుకూల శక్తుల అదాన, ప్రదానం జరుగుతుంది. ఒకరిలో ఉన్న చెడు భావనలు మర్కొ వ్యక్తిలో చొరబడే అవకాశం ఉండదు. నమస్కారం అన్నది సత్యగుణమైనదిమరి. అవకాశం ఉన్నపుడు ఎదుటి వ్యక్తికి నమస్కరించడం మంచిది. చేతులు జోడించి నమస్కరించడంతో మన విలువ కూడా పెరుగుతుంది. ఈ సాంప్రదాయాన్ని మన భావితరాలకు అందిద్దాం. వారిలో హిందూ సనాతన సాంప్రదాయాన్ని నింపుదాం.

# ఎడిటర్ ఇంటి పై దాడి హేయమైన చర్య



తహసీల్దార్ కుమార స్వామికు వినతి పత్రం అందజేస్తున్న గోనెగండ్ల జర్నలిస్టులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే పత్రిక సంస్థల ఎడిటర్ ఇళ్లపై ఎలాంటి సమాచారం లేకుండా కనీసం నోటీసులు జారీ చేయకుండా సోదాలు చేయడం హేయమైనా చర్య అని గోనెగండ్ల జర్నలిస్టులు అక్బర్ వలి, గౌస్ మొద్దీన్ తెలిపారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసులు సోదాలు చేయడం నిరసిస్తూ శుక్రవారం గోనెగండ్ల జర్నలిస్టులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన తెలియజేసి తహసీల్దార్ కుమార స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలుగులోకి తీయడంతో పాటు ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రక్రియలో భాగా స్వాములు అవుతున్న పత్రిక రంగంపై దాడి చేయడం ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టినట్టుగా భావిస్తున్నామన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తుండడంతో పత్రికల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. సాక్షి ఎడిటర్‌కు సెర్చ్ వారెంట్ చూపియకుండా పోలీసులు దౌర్జ్యనంగా ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం భయాందోళనకు గురిచేస్తుందన్నారు. భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవే దాడులు, ఇవే ఆంక్షలు ,ఇలాంటి బెదిరింపు కొనసాగే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గోనెగండ్ల జర్నలిస్టులు కరుణాకర్,ఈశ్వర్, కిరణ్ కుమార్, షఫీ, వీర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు సహించేది లేదు

-మీడియా పై దాడులను అరికట్టాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత



ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు కు వినతి పత్రం అందిస్తున్న మీడియా ప్రతినిధులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో విలేకరులుగా ఎలాంటి వేతనం లేకుండా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమసమాజ అభివృద్ధికి తోడ్పడుతూన్న మీడియాపై ప్రతినిధులపై దాడులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సి. బెళగల్ మండల ఇంచార్జి తహశీల్దార్ కు స్థానిక మండలంలో పత్రిక ప్రతినిధులు వినతిపత్రం అందించారు.మీడియా హక్కులను హరించే హక్కు ఎవరికీ లేదని, 8వ తేదీన విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిలోకి ముందస్తు సమాచారం లేకుండా సోదాలు నిర్వహించడం చాలా సిగ్గు చెటని ఇటువంటి చర్యలు పాల్పడుతు దాడులు చేస్తూ మీడియా గొంతు నొక్కే ప్రయత్నం మానుకోవాలని, సమసమాజ స్థాపన పై దృష్టి పెట్టాలని మీడియా ప్రతినిధులు సూచించారు.

# మంత్రి బి.సిని కలిసిన కోడుమూరు ఎమ్మెల్యే

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:**



తాడేపల్లిలోని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు కర్నూలు బిసిసిబి ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి బి.సిని శాల్వతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఎన్.ఎస్.పి కెనాల్‌పై బ్రిడ్జిని పరిశీలించిన మంత్రి బి.సి



బ్రిడ్జిని పరిశీలిస్తున్న దృశ్యం

**బన గాన పల్లె మేజర్, న్యూస్‌:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం వెళ్లే మార్గంలో బాల త్రిపుర సుందరి ఆలయానికి సమీపంలో కెసికెనాల్‌పై ఉన్న ఇరుకు వంతెన ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సత్కరించారు. బ్రిడ్జి. ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని డబుల్ బ్రిడ్జి ఏర్పాటు అయితే వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎరిష్కన్‌బాబు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడతామని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


మాట్లాడుతున్న సూపర్వైజర్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ దస్తగిరమ్మ అన్నారు. కిషోరి వికాసం (కౌమార బాలికల సాధికారత)వేసవి శిక్షణ కార్యక్రమములో భాగంగా శుక్రవారం పునరుత్పత్తి ఆరోగ్యం - బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. పట్టణంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గుల్జార్ ఆధ్వర్యంలో 15 నుంచి 18 సంవత్సరాల బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దస్తగిరమ్మబాల్యవివాహాలు వలన కలిగే అనార్థాల పై అలాగే పునరుత్పత్తి ఆరోగ్యశ్రీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో9,19,21అంగన్వాడి కేంద్రాల వర్కర్లు శాంతమ్మ , సుశీల, హుస్సేనమ్మ, ఎంఎస్కె గ్రీష్మ, ఆశా వర్కర్ అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అర్హులైన వారికి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులన మంజూరు చేస్తుంది కావున ప్రజలు కొత్తరేషన్ కార్డు లకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కుమారస్వామి కోరారు. సంబందిత సచివాలయాలలో ఈ దరఖాస్తు ను చేసుకోవాలన్నారు. అడ్రస్ మార్పు, పేరు మార్పు, కుటుంబంలో కొత్తగా రేషన్ కార్డు అవసరమై వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి స్మార్ట్ రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం కొత్త రేషన్కార్డు లు అనుమతి ఇవ్వలేద అయితే ప్రస్తుతం ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జవాన్ వీరమరణం పొందడం బాధాకరం- మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** పాకిస్తాన్లో జరుగుతున్న యుద్ధంలో మురళీనాయక్ వీరమరణం పొందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఒక ప్రకటనలో విడుదల చేశారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తాండాకు చెందిన మురళీనాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కలచివేసిందన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం వీరమరణం పొందిన మురళీనాయక్ తెలుగు ప్రజలకే గార దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. యుద్ధంలో మురళీనాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున సానుభూతి తెలుపుతున్నామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.సి ఇందిరమ్మ



**సంజామలమేజర్,న్యూస్:**

సంజామల మండలం మంగంపల్లె గ్రామంలోని శ్రీమతి.. శ్రీ వడ్డె చంద్రావతి, రమణ గార్ల ఏకైక పుత్రుడు మహేష్, సుమలతల వివాహ వేడుకకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..సిఐటియు

**డోన్, మేజర్న్యూస్:** అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు పట్టణ, మండల కార్యదర్శులు టి.శివరాం, ఏవి.భాస్కరరెడ్డి, అంగన్వాడివర్కర్లు యూనియన్ నాయకులు సులోచన, సుమలత, యశోదలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ నాగన్నకు సమ్మె నోటీసు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘాలు, ఏఐఎఫ్ డబ్ల్యూహెచ్, స్వతంత్ర ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20వ తేదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం రూ. 26వేలు, గ్రాట్యూటీ జీఓ నెంబర్ 8ని మార్పు చేయాలని, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీఓ ఇవ్వాలని, వేసవి సెలవులు ఇవ్వాలని, రైల్వే, విద్యుత్, స్టీల్, బ్యాంక్లు, ఇన్సురెన్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ విధానాలు ఆపాలనీ, బాల సంజీవని యాప్లో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడివర్కర్ల యూనియన్ నాయకురాలు పాల్గొన్నారు.




## మహిళకు ఉచిత కూట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయ సూర్య


కుట్టు శిక్షణా మహిళలతో సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే గిత్తజయసూర్య తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను మహిళలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన అనంతరం మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుంది అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం మహిళలు తమ గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఎదగాలని గ్రామాల్లో ప్రతి మహిళకు ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాన్ని ఆర్థిక స్వలమైన కోసమే వారి ఎదుగుదల కోసమే చంద్రబాబు మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడని దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఎదగాలని వారు కోరారు. అనంతరం శిక్షణ నేర్చుకుంటున్నా మహిళలతో ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ బిసి సంక్షేమ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్,ఎంపీడీవో దశరథ రామయ్య ఎంఆర్ఓ శ్రీనివాసులు ఏవో పీరు నాయక్ ఉచిత శిక్షణ కార్యక్రమం జిల్లా డైరెక్టర్ హుస్సేన్ శిక్షణ కోఆర్డినేటర్ మహేశ్వరి,టిడిపి నాయకులు కడుమూరు సుధాకర్ రెడ్డి,సేబ్ బాషా, నరసింహ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## రైతులు కౌలు కార్డులను సద్వినియోగం చేసుకోండి-ఏఈఓ.హిమబిందు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో శుక్రవారం మండల ఏఓ.మల్లేష్ కుమార్ ఆదేశాల మేరకు విఏఓ శశిదేవి ఆధ్వర్యంలో కౌలురైతు గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈఓ హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో కౌలురైతు గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.భూమిలేని కౌలు రైతులు భూయజమని నుండి కౌలుపత్రం పొందుకోవాలని కౌలు పత్రం ద్వారా రెవెన్యూ అధికారుల ద్వారా కౌలుకార్డు పొందుకువాలని సూచించారు.ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్, పంట నష్టం, పంట ఇన్సూరెన్స్ వంటి పథకాలు పొందుకోనుటకు తప్పనిసరిగా రెవెన్యూ అధికారులు జారిచేసే కౌలు కార్డు పొందుకోవాలని విఆర్ఓ శేఖర్ తెలిపారు.మిర్చి పంటను సాగు చేసే రైతులు నావధాన్యల సాగుతోపాటు పచ్చిరొట్టె వంటివీ ముందస్తుగా సాగుచేయాలన్నారు. భూమిసారవంతం చేసి పిహెచ్ స్థాయిని పెంచుతాయని తెలిపారు.రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామ రెవెన్యూ, వ్యవసాయ అధికారులు

## వాసవీ అమ్మవారి రజతోత్సవ కుంభాబిషేకం విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు


మాట్లాడుతున్న టంగుటూరు శీనయ్య

**బనగానపల్లెమేజర్,న్యూస్:** కోవెలకుంట్ల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి రజతోత్సవ కుంభాభిషేకం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆర్యవైశ్య ప్రపంచ మహాసభ నంద్యాల జిల్లా అద్యక్షులు టంగుటూరు శీనయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు పెండేకంటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో రజతోత్సవ కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మహిళా మండలి అద్యక్షురాలు వందన, మహిళా మండలి సభ్యుల సహకారంతో అమ్మవారి పూజా కార్యక్రమాలు వొడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అద్యక్షుడు కర్నాటి అభిలాష్ , యువజన సభ్యుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అద్యక్షులు పి.ఎస్ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు భరతుడు, కాసుల జంగంశెట్టి, బింగిమళ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**డోన్, మేజర్న్యూస్:** వివాహిత చిన్నారిని హత్య చేసిన అత్త, మామ, భర్త, బావలను ప్రభుత్వం తక్షణమే శిక్షించాలని ఐద్వా నాయకురాలు షేమిమ్బేగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న చిన్నారి మృతదేహానికి ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం నాయకురాలు షేమీమ్బేగం, మాధవి, షభానా, లక్ష్మిదేవిల బృందం నివాళులు అర్పించారు. అనతరం వారు మాట్లాడుతూ కోడుమూరు మండలం, గోరంట్ల గ్రామానికి చెందిన చిన్నారిని క్రిష్ణగిరి మండలం, ఎరుకులచెరువు గ్రామానికి చెందిన ఎల్లప్ప అనే వ్యక్తికి నాలుగు నెలల క్రితం వివాహం చేశారన్నారు. అయితే పట్టణంలో కాపురం ఉంటున్న చిన్నారిని మామ నరసింహులు, అత్త హనుమక్క, భర్త ఎల్లప్ప, బావ విఆర్ఓ ప్రహ్లాద్లు పథకం ప్రకారం హత్య చేశారన్నారు. అనంతరం హత్యకు గురైన చిన్నారి తల్లిదండ్రులతో, బంధువులతో మాట్లాడి చిన్నారి హత్య సంబందిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చిన్నారి హత్యకు కారణమైన వారిని శిక్షించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.


నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్న ఐద్వా నాయకురాలు

## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లోని గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, తిక్కన్నలు పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ నాయకులు జయరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంత్రాలయంలోని రాఘవేంద్రపురంలో ఓవర్హెడ్ వాటర్ ట్యాంకు కూలిపోవడం సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు. అధికారులు కాంట్రాక్టర్లు కలిసి కాసులకు కక్కృతి పడి నాణ్యతలేని ట్యాంకును హడావుడిగా నిర్మించి అటు ప్రజలకు నీళ్లు లేకుండా ప్రజాధనాన్ని వృధా చేసిన కాంట్రాక్టర్లు వారికి వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ట్యాంకు కూలిపోయిన ప్రదేశంలో ప్రత్యామ్నాయంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతు, శీను, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

### సాంకేతిక పరిజ్ఞానంతో

# నేరాలకు అడ్డుకట్ట

- ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్
- జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట వేస్తామని జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల అధికారులు, దర్యాప్తు అధికారులు, స్టేషన్ రైటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ నేరగాళ్లు సాంకేతికతను ఉపయోగిస్తున్న నేపథ్యంలో వారిని ఎదుర్కొనేందుకు పోలీసులు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. సాక్షులు రాజీ అయినా కూడా నింధితులకు సైంటిఫిక్ ఎవిడెన్స్‌తో శిక్షలు పడేవిధంగా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోలీసు అధికారులకు, దర్యాప్తు అధికారులకు, స్టేషన్ రైటర్లకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సరళాదేవి, ఎపిపి ఖాదర్ బాషా, డాక్టర్ రంగయ్య, డిఎస్పీలు, ఫోరెన్సిక్ నిపుణులకు పోలీసులు అధికారులు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, వెంకట్రామయ్య, రామాంజినాయక్, ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్‌లు డా. ఎస్ అసీం బాషా, డా. ఎం కిశోర్ కుమార్‌రెడ్డి, జి శ్యాం ప్రసాద్, కుమారస్వామి, జిజిహెచ్ డాక్టర్లు, పిపిలు, ఏపిపిలు, సిఐలు, ఎస్ఐలు, ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొమరోలు గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా శుక్రవారం స్వామి వారిని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరునాల సందర్భంగా స్వామి వారి తేరు మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామ టిడిపి నాయకులు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రుడు, వాటర్ షెడ్ ఛైర్మన్ చంద్ర, పెద్ద స్వామి, కొమరోలు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరుడు మురళీ నాయక్ - మంత్రి బి.సి



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. పాకిస్థాన్ యుద్ధంలో సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. సరిహద్దుల్లో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికి స్ఫూర్తిదాయకమన్నారు. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## కాళింగనర్థనోత్సవం అలంకారంలో..

# శ్రీ జ్వాలా నరసింహస్వామి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో వైశాఖ మాస నరసింహ జయంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జ్వాల నరసింహ స్వామిని అర్చక బృందం కాలింగ నర్తనోత్సవం అలంకారంలో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పల్లకిలో కొలువుంచి ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అర్చకులు మధుసూదన్ బృందం నవ కలశ పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాల నరసింహస్వామిని అశ్వవాహనంపై కొలువుంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారులు సహకరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారులందరు సహకరించాలని కమీషనర్ రవీంద్రబాబు కోరారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు, వెండింగ్ సర్టిఫికేట్లు అందచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుండి వీధి వ్యాపారస్తుల రీసర్వే ప్రారంభమవుతుందని వీధి వ్యాపారస్తుల వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వాస్తవ సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇప్పటికే నమోదైన వారు ఏవైన మార్పులు,చేర్పులు ఉంటే చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వెండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పరమేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటి మిషన్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికిపల్లకీ సేవ



**బనగానపల్లెమేజర్,న్యూస్:** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవను నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారంనాడు వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారంనాడు అమ్మవారి పల్లకి సేవను నిర్వహించడం ఆనవాయితి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ నిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్భంగా 33వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి జోసఫ్, 28వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కృపాకర్ ఆధ్వర్యంలో ఫరూక్ యువసేన సభ్యులు ఎస్పీజీ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆర్గనైజేషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దయాసిస్ సెక్రటరీ స్టాన్లీ విలియమ్స్, ఫరూక్ యువసేన సభ్యులు జార్జ్, శరత్, దివాకర్, ధనరాజ్, విజయానంద్, మధు, ప్రవీణ్, సాయి, శేఖర్ యువకులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

### బాలికల విద్యకు

# మొదటి ప్రాధాన్యత

- కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాలకు నిధులు మంజూరు



**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** బాలికల విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వంకు అందించిన ప్రతిపాదనకు కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్‌లుగా చేసి అవసరమైన వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 249 బాలికల గురుకుల విద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసి అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇతర వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లాలోని 22 కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల విద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలలుగా మార్చడం జరిగిందని నంద్యాల జిల్లాలోని డోన్, గోస్పాడు, కొలిమిగుండ్ల, జూపాడుబంగ్లా, బండి ఆత్మకూరు, ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, పగిడ్యాల, గడివేముల, నంద్యాల 2, ఆళ్ళగడ్డ, దొర్నిపాడు, అవుకు , శిరివెళ్ళ, పాణ్యం, మిడుతూరు, బనగానపల్లె, కొత్తపల్లి, సంజామల తదితర మండలాల్లోని కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసి అవసరమైన అదనపు గదులు, ఇతర మౌళిక వసతులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. అప్‌గ్రేడ్ చేయబడిన కెజిబివి జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.131కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి ప్రాధాన్యతగా గుర్తించి సాధ్యమైనంత తక్కువ సమయంలో టెండర్లను ఆహ్వానించడానికి ప్రధాన కార్యాలయాన్ని సులభతరం చేయడానికి అన్ని సైట్ ఇంజనీర్లు తమ జిల్లాల అన్ని కెజిబివిలకు జోడించిన జాబితాలోని లీడ్ స్టేట్‌మెంట్‌లను అందించాల్సిందిగా కేంద్రం కోరుతుందన్నారు.